నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

మంగళవారం 19 డిసెంబర్ 2023
TUESDAY, DECEMBER 19, 2023
HYDERABAD
పేజీలు : 8
PAGES

## రాష్ట్రపతికి ఘన స్వాగతం

నగరానికి చేరుకున్న ప్రెసిడెంట్ ద్రౌపది ముర్ము

నేడు హెచ్‌పీఎస్ శతాబ్ది వేడుకలకు హాజరు

3



బేగంపేట విమానాశ్రయంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు స్వాగతం పలుకుతున్న హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, చిత్రంలో నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తదితరులు





5

# ఉదయం 9 లోపే సిటీ క్లీన్

వందకు వంద శాతం ఇంటింటి చెత్త సేకరణ

మెరుగైన పారిశుధ్య నిర్వహణకు వంద రోజుల ప్రణాళిక

మై జీహెచ్‌ఎంసీ యాప్ ద్వారా నిరంతర పర్యవేక్షణ

తరచూ చెత్త వేసే 2640 ప్రాంతాలపై నజర్

《 చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం 》

**హైదరాబాద్ మహానగరాన్ని** చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు జీహెచ్‌ఎంసీ వంద రోజుల ప్రణాళికను సిద్ధం చేసింది. నగరంలో మెరుగైన పారిశుధ్య నిర్వహణకు వందకు వంద శాతం ఇంటింటికీ చెత్త సేకరణే లక్ష్యంగా జీహెచ్‌ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్ ప్రత్యేక కార్యాచరణ అమలుకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ప్రతి రోజూ ఉదయం 9 గంటలలోపే ఇంటింటి చెత్త సేకరణ పూర్తవ్వడంతో పాటు రోడ్లపై వేసిన చెత్త కుప్పలను క్లియర్ చేస్తున్నారు. ప్రధానంగా పారిశుధ్య నిర్వహణలో 'మై జీహెచ్‌ఎంసీ' యాప్ ద్వారా చెత్తకుప్పల తొలిగింపు పూర్తయిందా? లేదా? అనే 'క్లీనింగ్ స్టేటస్' వివరాలను అధికారులు పర్యవేక్షిస్తున్నారు. అలాగే గ్రేటర్ వ్యాప్తంగా 2,640 చోట్ల చెత్త కుప్పలున్నట్లు ఆస్కి (అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా) ఇచ్చిన నివేదిక ఆధారంగా బహిరంగ ప్రదేశాల్లో చెత్త లేకుండా చేయాలని, తరచూగా చెత్త వేసే వారిని గుర్తించాలని నిర్ణయించారు.

**- సిటీబ్యూరో, డిసెంబర్ 18 (నమస్తే తెలంగాణ)**

## ట్రావెల్ బస్సులలో డ్రగ్స్ రవాణా

రాజస్థాన్ నుంచి హైదరాబాద్‌కు..

ఇద్దరు అరెస్ట్..

రూ.56 లక్షల సొత్తు స్వాధీనం





సోమవారం పట్టుబడిన డ్రగ్స్‌ను చూపిస్తున్న రాచకొండ సీపీ సుధీర్‌బాబు

2



## దాన కిశోర్ బాధ్యతల స్వీకరణ

సచివాలయంలో సోమవారం పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా, హెచ్‌ఎండీఏ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న దాన కిశోర్, పక్కన హెచ్‌ఎండీఏ కార్యదర్శి పి.చంద్రయ్య తదితరులు

**- సిటీబ్యూరో, డిసెంబర్ 18 (నమస్తే తెలంగాణ)**

## జలమండలి ఎండీగా సుదర్శన్‌రెడ్డి బాధ్యతలు

5

సోమవారం జలమండలి ఎండీగా బాధ్యతలు చేపట్టిన సుదర్శన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్న దాన కిశర్

